


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
జూన్ 3, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## డిసెంబర్‌లో గ్లోబల్ సమ్మిట్

- సదస్సులో పాల్గొనాలని దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడికి ఆహ్వానం
- సానుకూలంగా స్పందించిన మషాటిలే
- భారత్, దక్షిణాఫ్రికాల మధ్య చారిత్రక బంధం ఉందని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2026 కార్యక్రమాన్ని ఈ ఏడాది డిసెంబర్‌లో నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనాలంటూ దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలేతో పాటు ఆ దేశ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. సీఎం ఆహ్వానంపై మషాటిలే సానుకూలంగా స్పందించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో పాల్ మషాటిలే నేతృత్వంలోని దక్షిణాఫ్రికా ప్రతినిధుల బృందంతో సీఎం సమావేశమయ్యారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, వైద్య పర్యాటకం, పరిశ్రమలు, పెట్టుబడుల విషయంలో

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ పాలన.. తెలంగాణకు శాపం

- రెండున్నరేళ్లలో రాష్ట్రాన్ని తిరోగమనంలోకి వెళ్లింది
- 'తెలంగాణ తొలి శత్రువు కాంగ్రెస్'
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- రేవంత్-మోదీ జోడీ ప్రభుత్వమే నడుస్తోందని ఆరోపణ




హైదరాబాద్, జూన్ 4: ఒకప్పుడు దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల వ్యవధిలోనే సంక్షోభాల గాడిలోకి నెట్టేసిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు, ఉపాధి, వ్యవసాయం.. ఏ రంగాన్ని చూసినా వెనుకబడిందని ఆరోపించారు. 'తెలంగాణ రైజింగ్' అంటూ నినాదాలు వినిపిస్తున్న ప్రభుత్వం.. వాస్తవానికి 'తెలంగాణ డిజాస్టర్'గా మారిందని వ్యాఖ్యానించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో మాట్లాడిన కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఒకేసారి రాజకీయ దాడి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి నేటి వరకు కాంగ్రెస్ పాత్రను ప్రశ్నిస్తూ, తెలంగాణకు చారిత్రకంగా అత్యధిక నష్టం చేసిన పార్టీ అదే అని మండిపడ్డారు.

**'అభివృద్ధి రాష్ట్రం నుంచి అప్పుల రాష్ట్రంగా మారింది'**

భారాస పాలనలో తెలంగాణ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఎదిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యుత్, సాగునీరు, పరిశ్రమలు, సంక్షేమం, ఐటీ రంగాల్లో రాష్ట్రం కొత్త ప్రమాణాలు నెలకొల్పిందన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడులు తగ్గిపోయాయని, రైతు సంక్షేమం ప్రశ్నార్థకంగా మారిందని, ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా గందరగోళంలో పడిందని ఆరోపించారు. ప్రతి వైఫల్యానికీ గత ప్రభుత్వాన్నే కారణంగా చూపడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి అలవాటైందన్నారు. పాలనలో అనుభవలేమి, నిర్ణయాల లోపం, రాజకీయ ప్రతీకార ధోరణి రాష్ట్ర భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని విమర్శించారు.

**రైతు డిస్కం... మీటర్లకు ముందుమాట?**

రైతు డిస్కం ఏర్పాటుపై కూడా కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ట్రాన్స్‌ఫార్మర్లకు మాత్రమే మీటర్లు పెడతామని చెబుతున్న ప్రభుత్వం.. రేపు మోటార్లకూ మీటర్లు తప్పనిసరిగా అమలు చేస్తుందని ఆరోపించారు. రైతులకు ఉచిత విద్యుత్‌పై

(మిగతా 2వ పేజీలో)

## కేంద్రంపై పోరుకు ఉమ్మడి కార్యాచరణ

- 8న ఇండియా కూటమి పక్షాల భేటీ
- 15 విపక్ష పార్టీలు హాజరయ్యే అవకాశం
- తొలిసారిగా టీవీకే పార్టీకి ఆహ్వానం




న్యూఢిల్లీ: ఇటీవల వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం జరిగిన రాజకీయ పరిణామాలు, కూటమిలో నెలకొన్న అభిప్రాయ భేదాల నేపథ్యంలో మరోమరు విపక్షాల ఐక్యత చాటేందుకు, కేంద్ర ప్రభుత్వంపై పోరుకు ఉమ్మడి కార్యాచరణ ప్రకటించేందుకు విపక్షాల 'ఇండియా' కూటమి పార్టీలు 8వ తేదీన హస్తినలో భేటీకానున్నాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా తృణముల్ అధినేత్రి మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ

(మిగతా 2వ పేజీలో)

## రెండ్రోజులు తేలికపాటి వర్షాలు

- చాలా ప్రాంతాల్లో తేలికపాటి, కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు
- చురుకుగా నైరుతి రుతుపవనాలు... నేడు కేరళను తాకే అవకాశం





## ఇరాన్‌పై యుద్ధం ఆపాల్సిందే.. ట్రంప్‌కు ఎదురుదెబ్బ, యూఎస్ హౌస్‌లో సంచలన తీర్మానం!

- ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యలను నిలిపివేయాలని ప్రతినిధుల సభ డిమాండ్
- ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా 215-208 ఓట్ల తేడాతో తీర్మానం ఆమోదం
- డెమొక్రాట్లతో కలిసి ఓటింగ్ లో పాల్గొన్న పలువురు రిపబ్లికన్ పార్టీ సభ్యులు
- ఓటింగ్‌ను నిలిపివేయాలని చూసిన హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ వ్యూహం ఫ్లాప్



## తెలంగాణలో పెరగనున్న భూముల విలువలు.. జూన్ 5 నుంచి కొత్త రేట్లు!

భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల మార్కెట్ విలువ సవరణ

పెరగనున్న స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు

శాస్త్రీయ పద్ధతిలో విలువలు సవరించినట్లు తెలిపిన మంత్రి పొంగులేటి

వాస్తవ ధరలకు అనుగుణంగా మార్పులు చేసినట్లు వెల్లడి

## ఢిల్లీలో ఘోరం



- ఇరుకైన హోటల్‌లో భారీ అగ్ని ప్రమాదం
- 11 మంది విదేశీయులు సహా 21 మంది సజీవదహనం
- పలువురికి గాయాలు
- 35 మందిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు
- శిథిలంగా మారిన ఐదంతస్తుల భవంతి
- ప్రాణాలను కాపాడుకునేందుకు చిన్నారితో మూడో అంతస్తు నుంచి దూకిన మహిళ
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్రపతి, ప్రధాని

2లో



## సంఘాలు పెట్టుకుని నాయకులు బాగుపడ్డారేమో కానీ!

కులాలపై పవన్‌కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు



## అమరావతి స్మార్ట్ సిటీకి భాగస్వామ్యం..

- రష్యా 'ఎలిమెంట్ గ్రూప్'కు నారా లోకేష్ ఆఫర్
- రష్యా సెమీకండక్టర్ దిగ్గజం ఎలిమెంట్ గ్రూప్‌తో మంత్రి లోకేష్ భేటీ
- విశాఖ, నెల్లూరు, శ్రీసిటీలలో తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- సెమీకండక్టర్, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం
- ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన ఎలిమెంట్ గ్రూప్
- అంతర్గత చర్చల అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటన



## రాయిగిరి గ్రామంలో దుర్గమ్మ పండుగ సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదాలు పొందిన- జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలంలోని రాయిగిరి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గమ్మ పండుగ ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ గారు అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీ ర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ, దుర్గమ్మ తల్లి కరుణాకటాక్షాలు జిల్లా ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు, ఎస్ఐ అనిల్ కుమార్,స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పోలీసు అధికారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



## మాజీ మంత్రి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన- కర్నాటి విద్యాసాగర్

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరోమాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందిన తన్నీరు హరీష్ రావు గారి జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మునుగోడు నియోజకవర్గ నాయకులు కర్నాటి విద్యాసాగర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హరీష్ రావు తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకత్వం ఆయనదని అన్నారు. సాగునీరు, రైతు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన చూపిన కృషి తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు.ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న హరీష్ రావు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ రానున్నది తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ గవర్నమెంట్ వస్తుందని ఆయన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా హరీష్ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## హస్తినాపురంలో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

### మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సారే, చీరలను పంపిణీ చేసిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాధవరం నరసింహారావు



ఎల్బీనగర్ 3 జూన్ :మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హస్తినాపురం లో ఘనంగా నిర్వహించారు. మలిదశ ఉద్యమకారుడు రంగారెడ్డి జిల్లా బి.ఆర్.ఎస్ యువజన విభాగం మాజీ అధ్యక్షులు మాధవరం నరసింహారావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హరీష్ రావు పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులకు హరీష్ రావు సారే, చీరలను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం హరీష్ రావు అభిమానులు, పార్టీ కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కేకును కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు చీమర్ల కృష్ణారెడ్డి, రేటినేని ముత్యాలరావు, లిక్కి ఇంద్రారెడ్డి, దూసరి అరుణ్ కుమార్ గౌడ్, రవీందర్ రెడ్డి, సింగిడి నవీన్ కుమార్, నాగార్జున, గౌడ్, శ్రీకాంత్, హనీష్ రావు, శివ, ఆదిత్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ లో పామ్ ఆయిల్ తోట దగ్ధం

### నిప్పు పెట్టిన దుండగులు

### ఫైర్ ఇంజన్ ఆలస్యంతో మరింత పంట నష్టం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 3

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వాటర్ బెడ్ దగ్గర గల రైతు మోసరపు సాయబు కి చెందిన ఆయిల్ ఫాం తోటకు ఎవ్వరో గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టగ కాపుకు వచ్చిన పామ్ ఆయిల్ పంట దాదాపు అరవై శాతం వరకు చెట్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయి భారీ పంట నష్టం జరిగింది. మంటలు ఎగిసి పడగా ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయగా అగ్నిమాపక శకటం ఆలస్యంగా రావడంతో పంట నష్టం మరింత పెరిగింది. తక్షణమే సదరు అధికారులు స్పందించి దుండగుల గుర్తించి శిక్షించాలని, ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి చేసారు.

# తెలంగాణ యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్-చైర్మన్ (కో-చైర్మన్)గా విగ్నేంద్ర వర్మ.ఆర్

### రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపిన విగ్నేంద్ర వర్మ



ఎల్బీనగర్, 3 జూన్ : తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ (కో-చైర్మన్ ) గా ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ కు చెందిన విఘ్నేంద్ర వర్మ. ఆర్ నియమస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిని బుధవారం తమ నివాసంలో కలిసి శు భాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా విగ్నేంద్ర వర్మ ఆరు మాట్లాడుతూ తనకు బాధ్యతలుఅప్పగించిన భారతీయ యువజన కాంగ్రెస్ నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కోసం శక్తివంతం లేకుండా కృషి చేస్తానని అన్నారు. వారి ప్రోత్సాహం, మార్గదర్శకత్వం నాకు ఈ బాధ్యతను మరింత నిబద్ధతతో నిర్వహించేందుకు మరింత స్ఫూర్తిని నింపిందని గుర్తు చేశారు. పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మనీష్ శర్మ, ఐవైసీ లీగల్ సెల్ జాతీయ చైర్మన్ రూపేష్ ఎస్, భదౌరియా, ఐవైసీ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, ఐవైసీ తెలంగాణ లీగల్ సెల్ చైర్మన్ నిఖిల్ రెడ్డి గూడూరు మరియు భారతీయ యువజన కాంగ్రెస్ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సహచర పదాధికారులు మరియు కార్యకర్తలతో కలిసి సంస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని విఘ్నేంద్ర వర్మ చెప్పారు.

# వనస్థలి శబరి అయ్యప్ప టెంపుల్ ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం

### అయ్యప్ప టెంపుల్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు మజ్జిగ, చలివేంద్రం దిగ్విజయంగా విజయవంతం

ఎల్బీనగర్, 3 జూన్ :వనస్థలి శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత రెండు నెలల పాటు మజ్జిగ, చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దావూర్తిని తీర్చారు. ఏప్రిల్ 2 వ తేదీన వనస్థలి శబరి అయ్యప్ప టెంపుల్ ఆవరణ ముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించిన మజ్జిగ కేంద్రం జూన్ రెండవ తేదీ వరకు మజ్జిగ, చలివేంద్రం దిగ్విజయంగా కొనసాగింది. ప్రతి రోజూ దాదాపు 2,000 మంది భక్తులకు, బాటసారులకు చల్లని మజ్జిగ, తాగు నీరు పంపిణీ చేశారు. మజ్జిగ, చలివేంద్ర కేంద్రం ముగింపు సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సుదీర్ఘ సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున విజయవంతం కావడానికి సహకరించిన గణేష్ ఆలయ కమిటీ వారికి, దుర్గా ఆలయ కమిటీ వారికి మరియు ఆర్థికంగా, శారీరకంగా మద్దతు నిలిపిన భక్తులందరికీ వనస్థలి శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది.



# ప్రతిభను ప్రోత్సహించిన ఎమిరేట్స్ తెలంగాణ సంఘం --

### ఇద్దరు విద్యార్థులకు రూ.50 వేల సహాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 3ప్రతిభ తో బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్న ఇద్దరు తెలంగాణ విద్యార్థులకు 50 వేల ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక, సంక్షేమ సంఘం. వివరాల్లోకి వేళ్తే, జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామ ప్రభుత్వ సెకండరీ పాఠశాల విద్యార్థులు న్యాతగిరి సంజన, దోనిపాల రాజ్ దీపక్ పదవ తరగతిలో అత్యుత్తుమమైన మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీ లో స్థానం సంపాదించుకొని విద్య ఖర్చులకై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కథనాన్ని వార్త పత్రికలో చూసిన ఈటిసిఏ ఫౌండర్ పీచర కిరణ్ కుమార్ ఈటిసిఏ ద్వార సహాయం అందించాలని సభ్యులను కోరడం జరిగింది. వెంటనే స్పందించిన సభ్యులు విరాళాల ద్వార 50 వేల రూపాయలను సమకూర్చి జూన్ 03 బుధవారం రోజున ఈటిసిఏ అద్యక్ష్యుడు చీటీ జగదీశ్వర్ రావు, కోఆర్డినేటర్ ప్యూనుగోటి సురేందర్ రావు ద్వార విద్యార్థుల పరిస్థితులను కథనంగా రాసిన పత్రిక రిపోర్టర్ శ్రీకర్ సహకారంతో భూపతిపూర్ గ్రామాన్ని సందర్శించి గ్రామ పెద్దల, పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో సంజన, రాజ్ దీపక్ లను అభినందించి సత్కరించి ఆర్థిక సహాయాన్ని అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా అద్యక్ష్యుడు జగదీశ్ ప్రభుత్వ పాఠశాల సిబ్బంది



అయిన బొల్లె చిన్నయ్య, గంగాధర్, ప్రసాద్, లక్ష్మీనారాయణ, మహేష్, శంకర్ లను అభినందిస్తూ అందిస్తున్న బోధన తీరును ప్రశంసించి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ సేవ కార్యక్రమానికి విరాళాలు అందించిన సభ్యులకు విద్యార్థులు, వారి తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్, నాయకులు అన్నవేని వేణు, మహేశ్వర్ రావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ ఆఫ్ అథారిటీ ఆఫ్ ఇండియా కి ఎంపికైన విద్యార్థిని...

### ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గత మూడు దశాబ్దాలలో ఇదే మొదటిసారి..

### పలువురు ప్రముఖుల అభినందనలు..

### ఘనంగా సన్మానించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

### మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన విస్డం పాఠశాల యజమాన్యం..



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 3:

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రానికి చెందిన విస్డం పాఠశాల లో చదువుతున్న చిదుమల్ల సాన్విక అనే విద్యార్థిని హైదరాబాద్ గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ ఆఫ్ అథారిటీ ఆఫ్ ఇండియా (క్రీడా పాఠశాల) కు ఎంపికైంది.. గత మూడు దశాబ్దాల కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఇదే మొదటిసారి కావడం గమనార్హం... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ జగిత్యాల లాంటి పట్టణాలలో అన్ని రకాల వసతులు ఉన్నా కూడా గత మూడు దశాబ్దాల కాలంలో ఏ పాఠశాల విద్యార్థి కూడా ఈ ఎంపిక కాలేకపోవడం ఒకింత బాధ కలిగించే విషయం..కానీ సాన్విక ఈ ఘనత సాధించడం పట్ల విస్డం పాఠశాల కరస్పాండెంట్ రాజిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల నుంచి విద్యార్థులను క్రీడారంగంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన విధంగా శిక్షణ ఇస్తున్నామని. ఈరోజు అందుకు తగిన ప్రతిఫలం లభించిందని హర్షం వ్యక్తం చేశారు. సాన్విక మొదటి నుండి క్రీడలలో చురుకుగా పాల్గొంటుందని అది గుర్తించి ఆమెపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి శిక్షణ ఇచ్చామని ఆమెకే కాకుండా పాఠశాలలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి క్రీడలలోని ప్రాథమిక అంశాల నుండి వారి లోపాలను సరిదిద్దుతూ శిక్షణ కొనసాగుతుందన్నారు. చదువులలో విద్యార్థులు రాణించాలంటే వారు క్రీడల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలి.మేము చదువుతో పాటు క్రీడలపై కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తాం.. క్రీడల ద్వారా శారీరక మరియు మానసిక ప్రశాంతత నెలకొంటుంది. .ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు ముందుకు సాగుతారు..కేవలం క్రీడలనే కాకుండా విద్యార్థులు ఏ ఏ రంగాలలో తమ నైపుణ్యాన్ని చూపిస్తారో వాటిలో వారికి శిక్షణ ఇస్తాం అన్నారు.

### మంత్రి చేతుల మీదుగా సన్మానం అందుకోవడం ఆనందంగా ఉంది...

ఇలా ఉండగా గత మూడు దశాబ్దాల కాలంలో మొదటిసారిగా క్రీడా పాఠశాలకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థిని సాన్వికను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సన్మానించడం పట్ల విస్డం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఏ.ఎమ్ .రాజు రెడ్డి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెన్షన్ క్లైములు వెంటనే చెల్లించాలి సిఐటియు నాయకులు మంద నరసింహారావు



వార్త మిర్రర్, మందమర్రి జూన్ 3:

సింగరేణి లోనీ గోదావరిఖని సీఎం పిఎఫ్ పరిధిలో గల బెల్లంపల్లి, గోదావరిఖని, భూపాలపల్లి రీజియన్ లకు సంబంధించిన పెన్షన్ క్లైములు జనవరి 2026 నుంచి వాయిదా పడటం వల్ల కార్మికులకు సకాలంలో రావలసిన పెన్షను పేమెంట్ కాక ఇబ్బంది పడుతున్నారని వెంటనే వారికి పెన్షన్ చెల్లించాలని సింగరేణి కలరిస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అధ్యక్షులు మంద నరసింహారావు డిమాండ్ చేశారు. బుధవారం అయన విలేకరులతో మాట్లాడారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఎంపిఎఫ్ కమిషనర్ 1998 నుండి ఇప్పటి వరకు మొత్తం పెన్షన్ కి సంబంధించిన రికవరీ వివరాలు సేకరించే పనిలో నిమగ్నమై పెన్షన్ క్లైమ్ లు పెండింగ్ లో పెడుతు న్నారని ఆయన మండి పడ్డారు. కొత్తగూడెంలోని సీఎంపీఎఫ్ కార్యాలయం లో లేని ఆటంకము, డిసెంబర్ 2025 వరకు గోదావరిఖని ప్రాంతంలో పెన్షన్ చెల్లింపులకు లేని ఆటంకం ఇప్పుడు కొత్తగా వచ్చిన అధికారికి ఎందుకు వచ్చిందో ఆయన స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ చెల్లింపుల ఆలస్యానికి పూర్తి బాధ్యత సీఎంపిఎఫ్ కమిషనర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా ఆలస్యం కాకుండా జనవరి 2026 నుంచి పెండింగ్ ఉన్న పెన్షన్ క్లెయిమ్ లను సెటిల్ చేసి పేమెంట్ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున సీఎంపిఎఫ్ గోదావరిఖని ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



## నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇంటి పథకం

వార్త మిర్రర్ మందమర్రి జూన్ 3: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం నిరుపేదలకు వరమని ఇందిరమ్మ ఇంటి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని పున్నారం గ్రామ సర్పంచ్ పెంచాలని కోరారు బుధవారం గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తయిన 12 గృహాలను ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది అని గుడి ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను సహకారం చేసేందుకు ఇందిరామ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. మండలంలోని పొన్నారం గ్రామాన్ని బైరెడ్డి ప్రాజెక్టుగా ఎంపిక చేసి అధిక సంఖ్యలో ఇందిరా మహిళలను మంజూరం చేయడం జరిగిందన్నారు గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసి సొంత ఇంటి కలను సహకారం చేస్తామన్నారు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలు మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంచాల అమృత కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, పెంచాల రాయలింగు, బొజ్జ రాములు, బేర సమ్మయ్య, గోశిక వినయ్, నీలం రవి గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

